ఖాజామైనొద్దీన్ కుటుంబానికి అండగా ఉంటా

ఖాజామైనొద్దీన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవా జీటీ, డిసెంబర్ 23 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనొద్దీన్ కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఖాజామైనొద్దీన్ కుటుంబ సభ్యులను యన్మన్‌గండ్లలో సోమవారం పరామర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనకు వెన్నంటి ఉండి రాష్ట్ర సాధనలో అనేక ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్ డ్డి, మాజీ ఎంపీపీ శీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగిరెడ్డి, చెన్నయ్య, ప్రతాప్, యాదయ్య, అబ్దుల్లా, కృష్ణగౌడ్, శ్రీను, నర్సింహులు, వెంకటేశ్, శంకర్, అంజయ్య, గోవిందునాయక్ పాల్గొన్నారు.

ప్రకృతిసేద్యం వైపు మొగ్గు చూపాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులను సన్మానిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, డిసెంబర్ 23 : రైతులు ప్రకృతి సేద్యం వైపు మొగ్గు చూపాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రంలో గ్రామ భారతి, జ్ఞాన సేత నేచర్ స్కూల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామ భారతి జిల్లా గౌరవ అధ్యక్షుడు జయచంద్రమోహన్ మాట్లాడుతూ నేలసారం పోయేలా చేస్తున్న వ్యవసాయ విధానాలకు కారణాలు, అవలంభించాల్సిన విధానాలు, ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి వివరించారు. జ్ఞాన సేత నేచర్ స్కూల్ ఫౌండర్ సత్యనారాయణ మూలంసంత గురించి వివరించారు. అనంతరం ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులను సన్మానించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్, శివకుమార్, స్రవంతి, రాంబాబు, విద్యాసాగర్, రవి, ప్రకృతి సేద్య రైతులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటించాలి

ఉన్న తాడూరులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆస్పిరేషన్ నర్వ బ్లాక్, పేట జిల్లాపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఈనెల 26న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నర్వ మండలంలో పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారని తెలిపారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ గరిమానరుల, ఏడీఏ జాన్ సుధాకర్, డీఆర్డీవో మొగులప్ప, డీపీవో కృష్ణ, డిప్యూటీ సీఈవో జ్యోతి, డీడబ్ల్యూవో జయ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరించాలి..

నారాయణపేట టౌన్, డిసెంబర్ 23 : ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలామ్, ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

- అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేయాలి
- కలెక్టర్ విజయేందిర బోయి



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 23 : ప్రజా సమస్యలకు అధికారులు పరిష్కారం చూపాల్సిందేనని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావా ణిలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 142 అర్జీలు అందగా, వాటిని పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు నివేదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణికి అందిన వినతుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మా పరిధిలోకి రాదంటే కుదరదన్నారు. పరిష్కారం చేయలేని వాటికి ఎక్కడ పరిష్కారం దొరు తుందనే వివరాలు, సూచనలు, సలహలు అందించాలన్నారు. అర్జీదారులపై సానుకూల దృక్పథంతో సమస్య పరిష్కారానికి మార్గాలు చూపాలన్నారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి..

ఎంపీడీవోలు, తాసీల్దార్లు, ప్రత్యేకాధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఇండ్ల సర్వే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారుల సమగ్ర వివరాలు మొబైల్‌యాప్‌లో పొందుపర్చాలన్నారు. సమావేశాల్లో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఆర్‌డీవో నర్సింహులు, జెడ్పీ సీఈవో వెంక ట్రెడ్డి, ఆర్డీవో నవీన్, డీపీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా వివరాలు నమోదు చేయాలి..

సర్వే వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సోమవారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రం క్రిస్టియన్‌పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ నైపుణ్యాలు పెంపు..

నిరుద్యోగ యువతకు ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ నాలెడ్జ్ సెంటర్‌ను మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో త్వరలో ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ సంస్థ (టాస్క్) ఆధ్వర్యంలో మహబూ బ్‌నగర్‌లో ఏర్పాటు చేస్తున్న స్కిల్ సెంటర్ ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు కల్పించడం, ఆంగ్లంలో మాట్లాడటం, మౌఖిక పరీక్షలు ఎదుర్కొనేలా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో టాస్క్ మేనేజర్ సిరాజ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మొబైల్ దొంగిలిస్తే ఫిర్యాదు చేయాలి

- నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్



మొబైల్ ఫోన్ అందుకున్న బాధితులతో ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, డిసెంబర్ 23 : ఎవరైనా తమ మొబైల్ ఫోన్ దొంగిలించబడితే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. రెండు నెలలుగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించబడిన మొత్తం 70 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రికవరీ చేసిన ఫోన్ల విలువ రూ.10.50ల క్షలు ఉంటుందని తెలిపారు. బాధితులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి..

జిల్లాలో శాంతి భద్రతలు పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు. సోమవారం పట్టణంలోని పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల విచారణను పారదర్శకంగా చేయాలన్నారు. పోక్సో, గ్రేవ్ కేసులను త్వరితగతిన విచారణ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూదం తదితర వాటి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు..

ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 6 ఫిర్యాదులు వచ్చాయి. బాధితులతో ఆర్జీలు స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చట్టప్రకారం పరిధించి పరిష్కరించాలని సంబంధిత సీఐలు, ఎస్సైలకు ఫోన్‌లో ఆదేశించారు.ఆయా కార్యక్రమాలలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ డ్డి, రాంలాల్, ఐటీ కోర్ ఎస్సై వసంత, కానిస్టేబుల్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఊట్కూర్, డిసెంబర్ 23 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ గరిమానరుల అన్నారు. సోమవారం మండలంలోని మల్లేపల్లిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ప్రజా పాలనలో భాగంగా అందించిన దరఖాస్తు వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా యాప్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయగౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జడ్చర్ల, డిసెంబర్ 23 : జడ్చర్ల రూరల్ మండలంలో మంగళవారం ఉదయం 8నుంచి 11గంటల వరకు కావేరమ్మపేట, బాబానగర్, బాలా జీగర్, అల్మాస్ ప్రాంతం, ఇంద్రనగర్, శ్రీనివాస కాలనీల్లో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటయ్య తెలిపారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేకి

నారాయణపేట రూరల్, డిసెంబర్ 23 : కాంగ్రెస్ అడ్డగోలు వాగ్దానాలు చేసి రైతులను, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు వేపూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2ల క్షు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇంత వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రైతులకు ఎకరాకు రూపాయలు రూ.5వేల రైతుబంధు పంట పెట్టుబడి సాయం ఏడాదికి రెండు సార్లు అందజేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.7,500లు పంట పెట్టుబడి సాయం అందజ్తోమని ఇంత వరకు ఒక్క పైసా ఇవ్వ తేదన్నారు. పంటల సాగు కోసమే రైతు పెట్టుబడి సాయం అందజేస్తుండగా, రైతులు పంటలు వేస్తేనే రైతు భరోసా వేస్తామంటే వారు అప్పుచేసి పంటలు సాగు చెయ్యాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రైతు భరోసా ఇవ్వాలి

ధన్వాడ, డిసెంబర్ 23 : రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా రైతులందరికీ రైతుభరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ వెంక ట్రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కిష్టా పూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. బీఆర్ఎస్ సర్కారులో రైతులందరికీ రైతుబంధు ఇచ్చిన తరహాలోనే కాంగ్రెస్ ఇవ్వాలన్నారు.

కూలీలకు జీవన భృతి ఇవ్వాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్ నాయకులు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 23 : భూమి లేని వ్యవసాయ కూలీల తోపాటు మూడెకరాలు కలిగిన రైతులను వ్యవసాయ కూలీలుగా గుర్తించి వారికి జీవనభృతి ఇవ్వాలని ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి యాదగిరి, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సలీం డిమాండ్ చేశారు. సోమవారం ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడెకరాలు కలిగిన వారు కూడా కూలీపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. రైతుల్లో 50శాతంపైగా వ్యవసాయ కూలీలు ఉన్నారని, వీరికి ఏడాది పొడవునా పని దొరకడం లేదన్నారు. కేవలం రెక్కల కష్టం మీద ఆధారపడి బతుకుతున్న మూడు ఎకరాల లోపు ఉన్న వ్యవసాయ కూలీలందరికీ రూ.12వేలు జీవన భృతి వర్తింపచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, చెన్నా డ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల వస్తువులు పంపిణీ

విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న గూంజ్ సంస్థ సభ్యులు

పాల మూలు, డిసెంబర్ 23 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోడూరులో హైదరా బాద్ సన్‌సిటీలోని గూంజ్ సంస్థవారు సోమవారం 100మంది ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ఆట వస్తు వులు, పెన్నులు, 100 మంది వృద్ధులకు దుప్పట్లు, చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వరదరాజు, లక్ష్మమ్మ, కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ రాజుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ నర్సింహులు, మన్యంకొండ మాజీ బోర్డుమెంబర్ చిన్న య్యగౌడ్, కోప రేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణయ్యగౌడ్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

మాట్లాడుతున్న నాగం కుమారస్వామి

మహబూబ్‌నగర్ విద్యావి భాగం, డిసెంబర్ 23 : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండి స్తున్నామని పాలమూరు యూనివర్సిటీ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం పీయూ అకాడమిక్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ నాగం కుమార స్వామి మాట్లాడుతూ చట్టస భ్లో భారత రాజ్యాంగ నిర్మాతను అవ హేళన చేస్తూ అమిత్‌షా మాట్లాడడం సరికాదని, తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కిశోర్, అర్జున్‌కుమార్, రవికుమార్, జిమ్మికార్టన్, పర్వ తాలు, రవీందర్ గౌడ్ సోమేశ్వర్, జ్ఞానేశ్వర్, మధు పాల్గొన్నారు.

ప్రతి వస్తువుకు రశీదు ఇవ్వాలి

మహబూ బ్‌నగర్, డిసెంబర్ 23 : కొన్న ప్రతి వస్తువుకు రశీదు ఇవ్వాలని కన్యూమర్ అవేర్‌నెస్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆడమ్స్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో కన్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

నారాయణపేట, డిసెంబర్ 23 : మద్దూర్ మండల కేంద్రంలోని హెచ్‌పీ గ్యాస్ గోదాంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో చనిపోయిన కార్మికుడి కుటుంబానికి రూ.50ల క్షలు, గాయపడ్డ వారికి రూ.25లక్షలు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్య గౌడ్ బాల్‌రాం డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏవో జయ సభకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

హిందూపూర్‌లో పశుగణన

కృష్ణ, డిసెంబర్ 23 : మండలంలోని హిందుపూర్‌లో సోమవారం పశువైద్యులు రమణ సిద్దార్థ ఆధ్వర్యంలో పశుగణన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మూసాపేట, డిసెంబర్ 23 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రమాదాలకు గురైన వారి సౌకర్యం కోసం 108అంబులెన్స్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల కోసం 102 వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో దిలీప్‌కుమార్, మాజీ ఎంపీపీలు నాగార్జున డ్డి, కృష్ణయ్య, రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరు ధ్‌డ్డి

బాలానగర్, డిసెంబర్ 23 : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. సోమవారం బాలానగర్ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 50 మంది లబ్ధిదారులు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం దేవుని గట్టతం డా బీటీ రహదారికి శంకుస్థాపన చేశారు.

చెత్తశుద్ధి కేంద్రానికి స్థల పరిశీలన

జడ్చర్లలో చెత్తశుద్ధి కేంద్రం ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

జడ్చర్ల, డిసెంబర్ 23 : మున్సిపాలి టీలో సేకరించే చెత్తను శుద్ధి చేసేం దుకు సంబం ధించిన చెత్త శుద్ధి కేంద్ర స్థలాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో పందిరి గట్టు వద్ద చెత్త సేకరణ, చెత్త శుద్ధి కేంద్ర(డీఆర్‌సీసీ)నిర్మాణం కోసం 6 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. డీఆర్‌సీసీ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు.

డ్రైయినేజీ పనులు ప్రారంభం

మున్సిపాలి టీలోని 16వ వార్డులోని గంజ్ స్టేట్‌బ్యాంక్ ప్రాంతంలో సోమవారం డ్రెయినేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం రూ.4ల క్షు నిధులతో డ్రెయినేజీ పనులను చేపట్టడం జరిగిందని కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగరాజు, ప్రశాంత్‌రెడ్డి, సతీష్, రాజు, నంద కిశోర్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు, పర్మటయ్య, వెంకటేశ్, కృష్ణారెడ్డి, రాజేశ్ ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

దేవరకద్ర, డిసెంబర్ 23 : మండలంలోని తప్పోవన్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. కలెక్టర్‌గా మాధవి, జేసీగా ప్రియాంక, డీఈవోగా శ్రీబిందు, స్పందన, ఎంఈవోగా అర్చన, ప్రిన్సిపాల్‌గా హేమలత, వైస్ ప్రిన్సిపాల్‌గా శివరామకృష్ణ, కరస్పాండెంట్‌గా హిందుప్రియతో పాటు 50మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిరంజన్ డ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో విద్యార్థి ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాలానగర్, డిసెంబర్ 23 : మండలంలోని నేర్లాళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు హెచ్‌ఎం సత్యశీలారెడ్డి తెలిపారు. మరిచెట్టు తండాకు చెందిన రాంచరణ్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడని తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం తోపాటు ఉపాధ్యాయులు దివాకర్, గ్రామస్తులు మంజ్యానాయక్, నారాయణగౌడ్ తదితరులు సన్మానించి అభినందించారు.

శిశుమందిరంలో గణిత మేళ

జడ్చర్ల, డిసెంబర్ 23 జడ్చర్ల మున్సిపాలిటీలోని బాదేపల్లి సరస్వతి శిశుమందిరంలో సోమవారం గణిత మేళాను నిర్వహించారు. ప్రముఖ భారత తీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mohd Tousif Iqbal S/o Muzafar age 32 years, Occ: Business, R/o H.No.1-3-55, Hajikhanpet, , Narayanpet Town & Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential plot bearing No.Sy.No. 65/1A/2, 65/1AA/A, 65/ 2A/2 admeasuring 133.33 Sq.Yrds., situated at Vallampally Gramshivar Utkoor Mandal, Naryanapet Dist., which is bounded as under: **East:** Plot No.11, **West:**15" Road, **North:** others Land, **South:** Plot No.13.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chakali Narsimulu S/o Narsappa age 51 years, Occ: Business, R/o H.No.3-42, Gundmal Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** S.Sugunamma @ Suguna W/o C.Narsimulu age 43 years, Occ: Business, R/o H.No. 3-42, Gundmal Village, Kosgi Mandal, Narayanpet Dist.,గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential plot bearing No.68 &69, admeasuring 240.00 Sq.Yrds.,in Sy.No.1737 situated Kosgi Village & Mandal, Narayanapet Dist., which is bounded as under: **East:** Road, **West:** Plot No.70,**North:** 20" Road, **South:** Plot No.75 &76.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mochi Narsimulu S/o Balappa age: 46 years, Occ: Business, R/o H.No.6-77, Mochi Street, Sarjakhanpet, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.24 admeasuring 133.33 Sq.Yrds., out of Sy.No.1611& 1612 situated Kosgi Village of Kosgi Mandal, Narayanapet Dist., which is bounded as under: **East:** Plot No.13, **West:** 25Ft wide road, **North:** Plot No.23, **South:** Plot No.25.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chinna Anjaneyulu